# శ్రీశ్రీ కళావేదిక

అనంతపురము - 515 003, ఆంధ్రప్రదేశ్, ఇండియా.

## భావవీణ ప్రత్యేక సంచిక

Journal of Literary, Culture & Language Studies

Vol. 19 - Issue. 5 - Spl. Edition - May 2022 - ISSN No. : 2456-4702


# మహాకవి శ్రీశ్రీ జీవితం - సాహిత్యం



జాతీయ సదస్సు

తేది:9 & 10 మే 2022

నిర్వహణ :

శ్రీశ్రీ కళావేదిక

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం శాఖ

అనంతపురం -515 003.

Scanned with CamScanner

| | | |
|---|---|---|
| 26. శ్రీశ్రీ కవితా హృదయం : ఒక పరిశీలన | - ఓ. అన్నమ్మ | 121 |
| 27. ఖడ్గసృష్టిలో అభ్యుదయ భావనలు | - సుభాషిణి ప్రత్తిపాటి | 124 |
| 28. శ్రీశ్రీ సాహిత్యం - ఖడ్గసృష్టి స్థానం | - మార్తల పవన్ కుమార్ రెడ్డి | 127 |
| 29. మహాప్రస్థానం - శ్రీశ్రీ భావాలు | - తాడి రేవతి | 130 |
| 30. శ్రీశ్రీ 'మహా ప్రస్థానం' కవితలు | - డా॥. కడివెండి మమత | 134 |
| 31. మహాకవి "శ్రీశ్రీ" - మహాప్రస్థానం : కావ్య స్వరూపం - వస్తు పరిచయం | - రామకృష్ణ ఇడుకుల్ల | 138 |
| 32. శ్రీశ్రీ కవిత్వంలో 'అధివాస్తవికత' | - భమిడిపాటి గౌరీశంకర్ | 151 |
| 33. శ్రీశ్రీ మహాప్రస్థానం - అనుశీలన | - హిమబిందు వేదుల | 154 |
| 34. శ్రీ శ్రీ జయభేరి - ఒక విశ్లేషణ | - డా॥. టి. శ్రీదేవి | 158 |
| 35. సాహిత్యంపై మహాకవి శ్రీశ్రీ ప్రభావం | - పి. గాయిత్రి | 161 |
| 36. మహాప్రస్థానం - పీడిత తాడిత వర్గాల రాజ్యాంగం | - కొండ మోహన్ | 166 |
| 37. శ్రీ శ్రీ మహా ప్రస్థానం - సామాజిక చిత్రణ | - బి. క్యాథరీన | 169 |
| 38. శ్రీశ్రీ కథలు - స్త్రీ జీవన చిత్రణ | - డా॥. పులపర్తి శ్రీనివాసరావు | 174 |
| 39. తెలుగు సాహిత్యంపై శ్రీ శ్రీ ప్రభావం | - కాళేశ్వరం కృష్ణమూర్తి | 178 |
| 40. శ్రీశ్రీ మహాప్రస్థానం- అభ్యుదయవాదం | - డా॥. కె. చెన్నకేశవరెడ్డి | 183 |
| 41. "శ్రీశ్రీ దేశచరిత్రలు - మార్క్సిస్టు దృక్పథం" | - డా॥. జె. సంగీత | 186 |
| 42. శ్రీ శ్రీ కవిత్వంలో - అలంకారిత | - డా॥. పెద్దింటి ముకుందరావు | 189 |
| 43. శ్రీశ్రీ మహా ప్రస్థానం - కవితా వస్తువు | - పి. భార్గవీ ప్రియదర్శిని | 192 |
| 44. శ్రీశ్రీ మహాప్రస్థానం - కావ్య ప్రయోజనం | - డా॥. నేమాని శారద | 197 |
| 45. శ్రీశ్రీ జీవితం - సాహిత్యం | - డా॥. జి. పార్వతి | 201 |
| 46. శ్రీరంగం శ్రీనివాసరరావు జీవితం - సాహిత్యం | - డా॥. మాదా శంకరబాబు | 204 |
| 47. శ్రీశ్రీ సాహిత్య నేపథ్యం | - పాత్తూరి శ్రీనివాసులు | 210 |
| 48. శ్రీ శ్రీ నవరసాల కథలు - ఒక పరిశీలన | - అంకే మదనమోహన | 214 |
| 49. శ్రీశ్రీ - ఆధునిక సాహిత్యంలో వేగుచుక్క | - కె. రంగనాయకులు | 221 |
| 50. సిప్రాలి కవితలు | -డా॥. పి. నరసింహులు | 224 |
| 51. అనంతం - శ్రీశ్రీ విదేశీయాత్రానుభవాల పరిశీలన | - డా॥. ఎం. లక్ష్మయ్య | 226 |
| 52. శ్రీశ్రీ కవిత సమాజపు భవిత - విశ్లేషణ | - డా॥. జాడ సీతాపతి రావు | 231 |
| 53. శ్రీకాకుళ ఉద్యమ స్ఫూర్తిగీతం - 'మరో ప్రస్థానం' | - డా॥. దార్లపూడి శివరామకృష్ణ | 234 |

BHAVAVEENA Spl. Issue
Vol. 19, Issue. 5, May 2022 (Spl. Issue)
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal under Arts and Humanities Category

# శ్రీశ్రీ మహాప్రస్థానం - కావ్య ప్రయోజనం

- డా. నేమాని శారద, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.వి.యస్. కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఎ), విశాఖపట్నం.

"కవికర్మనీషీ పరిభూ: స్వయం భూ:" అని కవి శబ్దం పరమాత్మ పరంగా వాడబడినప్పటికీ, అనంతర కాలంలో 'ఋషి' పరంగా వ్యవహారానికి వచ్చింది. "నానృషి: కురుతే కావ్యమ్" అనగా ఋషి కానివాడు కవిగాడు. ఋషి అనగా ద్రష్ట. తత్త్వదర్శనం చేయగలవాడు, అదే ప్రతిభ. అనగా ఋషి ముందుగా లోకాన్ని దర్శించి, దానినివర్ణిస్తే కవి అవుతాడు.వాల్మీకి మహర్షి మొదట ద్రష్ట, తరువాత తాను చూసిన దానిని వర్ణించి (రామాయణం) కవిగా మారాడు.

- కావ్యాలంకార సంగ్రహం- భట్టుమూర్తి, పుట-110

"లోకోత్తర వర్ణనా నిపుణ: కవి:" అన్నప్పుడు కవికి లోకోత్తర వర్ణనా నైపుణ్యం ప్రతిభ వల్లనే కలుగుతుంది. ఆత్మానందాన్ని స్వయంగా పొందిన కవి వర్ణన చేస్తాడు. దీని వలన అతడు ఆనందాన్ని అనుభవిస్తాడు. ఆ వర్ణనలను చదివిన సహృదయుడైన పాఠకుడు అదే ఆనందాన్ని అనుభవిస్తున్నాడు. ఈ అనుభూతే కావ్య ప్రయోజనమా?

కవులు మూడు రకాలు. శాస్త్రకవి, కావ్య కవి, ఉభయకవి. వీరిలో ఉత్తరోత్తరుడు శ్రేష్ఠుడు. ఉభయ కవినే విద్వత్కవి అంటారు. అటువంటి విద్వత్కవి ద్వారా లభించిన కావ్యానికి ప్రయోజనమేమిటి?

## కావ్య ప్రయోజనం :

"కావ్యం యశసే అర్థకృతే వ్యవహారవిదే శివేత రక్షతయే ।
సద్య: పరనిర్వృతయే కాంతా సమ్మిత యోప దేశయుజే॥

అనే మమ్మటుని కావ్యప్రకాశం లోని నిర్వచనం అందరికీ తెలిసినదే. యశస్సు కోసం, ధనం కోసం, వ్యవహార జ్ఞానం, అశుభ నివారణతో పాటు ఐహికాన్ని విడిచి పెట్టించగలిగేది కూడా కావ్యమే.

ముఖ్యంగా మన ప్రాచీన కవులలో నన్నయ తన భారతాన్ని 'జగద్ధితంబు'గా రచించాడు. తిక్కన సోమయాజి ఆంధ్రావళికి మోదం కలిగించడం కోసం రచించానని చెప్పాడు. 'కాంతాసమ్మితమైన ఉపదేశం కావ్యప్రయోజనమని రామరాజభూషణుడు తన 'కావ్యాలంకార సంగ్రహం'లో వివరించాడు. పాశ్చాత్య కవులు కూడా ఉపదేశానందాలే కావ్య ప్రయోజనంగా పేర్కొన్నారు.

ఆ బ్రహ్మానంద సహోదరమైన కావ్య ప్రయోజనాన్ని అందించే విద్వత్కవుల కోవలోనివాడే శ్రీశ్రీ. శ్రీశ్రీగా ప్రసిద్ధికెక్కిన శ్రీరంగం శ్రీనివాసరావు తెలుగు సాహిత్యంలోనే అగ్రస్థానంలో నిలిచిన మహాకవి. కవితలు, కథలు, నవల, స్వీయచరిత్ర వంటి ఎన్నో రచనలు చేసిన శ్రీశ్రీ సాహిత్య వినీలాకాశంలో ధ్రువతార. శ్రీశ్రీ కవిత రసభావ ఝురి. ఆయన రాసినకావ్యాలలోకెల్లా మకుటాయమానమైనది మహాప్రస్థానం. ఈ కావ్యరచనతో తెలుగు సాహితీ ప్రపంచాన్నంతా ఒక్కసారిగా తనవైపు తిప్పుకున్నాడు. తదనంతర కాలంలో ఎందరో యువకవులు శ్రీశ్రీ భావజాలంలో చిక్కుకుపోయారు.

"గురజాడ తెలుగు కవిత్వానికి ఒక కొత్తమలుపు యిచ్చాడు. రథాలూ, పల్లకీలూ, గుర్రబ్బళ్ళూ వెళ్ళేదారిని తప్పించి, మోటార్లూ, రైలుబళ్ళూ తిరిగే ఆధునిక యుగానికి తెలుగు కవిత్వాన్ని మళ్ళించాడు. గురజాడ చూపించిన మలుపును నేను మహాప్రస్థాన గీతాలతో మరింత వెడల్పు చేశాను."

(శ్రీశ్రీ- మహాప్రస్థానం- నామాట- పుట-4)

శ్రీశ్రీ మహాప్రస్థాన కావ్యానికి చెలం "యోగ్యతాపత్రం" రాస్తూ



Scanned with CamScanner

Vol. 19, Issue. 5, May 2022 (Spl. Issue)
ISSN No. : 2456-4702 · RNI No. APTEL/2003/12253

"నెత్తురూ, కన్నీళ్ళు కలిపి ఒక కొత్త టానిక్ తయారు చేశాడు శ్రీశ్రీ యీ వృద్ధ ప్రపంచానికి"

"మాటల్ని కత్తులూ, ఈటెలూ, మంటలుగా మార్చటం అతనికే చేతనవును...."

"అతని హృదయం లోంచి మన హృదయంలోకి ......గా పంపిన ఉత్సాహాలు నెత్తురు కాలవ అనిపిస్తుంది.

(మహాప్రస్థానం- యోగ్యతాపత్రం- చెలం- పుట 8)

అదే కదా అందరూ చెప్పిన కావ్య ప్రయోజనం. కవి హృదయం లోంచి పాఠకుని హృదయంలో ప్రవేశపెట్టే భావాల పరంపర.

రాబందుల రెక్కల చప్పుడు, పయోధర ప్రచండ ఘోషం, ఝుంఝానిల షడ్జధ్వానం వినిపించే ఈ మహా ప్రస్థానంలో మొత్తం 40 ఖండికలున్నాయి. ఇందులో మొదటి ఖండిక మహాప్రస్థానం:

బాటలు నడచీ
పేటలు కడచీ
కోటలన్నిటిని దాటండి
నదీనదాలు
అడవులు కొండలు
ఎడారులా మనకడ్డంకి
పదండి ముందుకు
పదండి త్రోసుకు

అంటూ సామ్యవాద ప్రపంచం పిలించిందనీ ఈ పీడిత పెట్టుబడిదారీ ప్రపంచాన్ని వదిలి సామ్యవాద బాటలోకి పదమని శ్రీశ్రీ యిచ్చిన పిలుపిది. కనబడలేదా మరో ప్రపంచపు ధగధగలు అంటూ పీడిత జనులలో తన కావ్యంతో ఉత్సాహాన్ని నింపుతున్నాడు.

**జయభేరి :**

నేను సైతం
ప్రపంచాగ్నికి
సమిధనొక్కటి ఆహుతిచ్చాను। అంటూ సాగిన ఈ గీతంలో నేను అనేది ఆత్మాశ్రయం కాదు. ... పెట్టుబడిదారీ, దోపిడీ సమాజంలో ఒళ్ళొంచి ... పనిచేసే ఒక శ్రామికుడు, కర్షకుడు, కార్మికు... కవితతో ఒక్కసారిగా దేశం కోసం పనిచేసే కష్టజీవు... కావ్యనాయకులైపోయారు. ప్రాచీన సాహిత్యానికి ... చుక్కలా ఒక సామాన్యుడిని కావ్య నాయకుని... ప్రతిధ్వనిస్తున్న ఈ గేయం అజరామరం.

**ఋక్కులు :**

కుక్కపిల్లా అగ్గిపుల్లా సబ్బుబిళ్ళా
హీనంగా చూడకు దేన్నీ
కవితామయమేనోయ్ అన్నీ

దశరూపక కర్త "రమ్యం జుగుప్సితముదార ... నీచం..." అనే శ్లోకంలో రమ్యమైనదైనా, రోతగొల్పే... ఉత్తమమైనా, నీచమైనా, వస్తువైనా కాకపోయినా లో... కవిచే భావ్యమానమై రసభావాన్ని కలిగించనిది ఏదీ ... అనే భావార్థం ఋక్కులు గేయంలో కనిపిస్తుంది.

'అవతారం' ఖండికలో పెత్తందారీ భూస్వాముల... శ్రామికుల తిరుగుబాటును ప్రతీకాత్మకంగా చెప్ప...

పుడమి తల్లికి
పురుటి నొప్పులు
కొత్త సృష్టిని స్ఫురించాయి.

అంటూ నూతన సమ సమాజ స్థాపనను సూచించా...

**భిక్షువర్షీయసి :**

దారిపక్క, చెట్టుకింద,
ఆరిన కుంపటి విధాన
కూర్చున్నది ముసల్దొకతె
.......................
.......................
దిక్కులేని దీనురాలు
.......................
ఆ అవ్వే మరణిస్తే
ఆ పాపం ఎవ్వరిదని

(మహాప్రస్థానం- పుట...)

అంటూ అవ్వ మరణానికి సమాజంలో వున్న అందరి బాధ్యత మోపుతూ, సమాజం సిగ్గుపడేలా చేసాడు శ్రీశ్రీ. సమాజంలో జరుగుతున్న అన్యాయాలూ, అక్రమాల పట్ల మనందరి బాధ్యతను గుర్తు చేయడమే ఈ కవిత ప్రయోజనం.

ప్రతిజ్ఞ :

తెలుగు సాహిత్యాన్ని వాస్తవికత వైపు నడిపిన కవిత ఇది. దేశం కోసం తమ రక్తాన్ని చిందించి పనిచేసే కృషీవలులు, కార్మికులు, శ్రామికులు, కమ్మరి, కుమ్మరి, జాలరి, సాలెలు, అనాధలు, అభాగ్యులంతా కలిసి ఈ దోపిడీ వ్యవస్థపై విప్లవ శంఖం పూరిస్తారని, నవ్య కవిత్వానికి వీరే ప్రాణమని చెప్పాడు శ్రీశ్రీ.

నాలో కదిలే నవ్య కవిత్వం
కార్మిక లోకపు కళ్యాణానికి
శ్రామిక లోకపు సౌభాగ్యానికి
సమర్పణంగా సమర్చనంగా...

(మహాప్రస్థానం, పుట-61)

అంటూ తన కవిత్వాన్ని శ్రమ జీవులకు అర్పించాడు.

చేదుపాట :

వెనుక దగా ముందు దగా
కుడి యెడమల దగా దగా

(మహాప్రస్థానం, పుట- 63)

అంటూ పెట్టుబడిదారీ వ్యవస్థలో పీడిత మానవుల ఘోషను గుండెలకు అంటుకొనేలా విన్పిస్తాడు.

'నవకవిత'లో శ్రీశ్రీ నవ్య కవిత్వానికి కావలసిన లక్షణాలని వర్ణించి చెప్పాడు. ఈ కవిత నిండా విప్లవ ప్రతీకలను వుపయోగించాడు. సమాజాన్ని మార్చగలిగే కవిత్వం రావాలని కోరుకున్నాడు.

పెనునిద్దర వదిలించేదీ
పరిపూర్ణపు బ్రదుకిచ్చేదీ
కావాలోయ్ నవకవనానికి

(మహా ప్రస్థానం, పుట- 72)

దేశ చరిత్రలు :

ఈ కవితలో శ్రీశ్రీ చరిత్ర అంటే రాజుల గాథలు కావని, ఏ చరిత్ర శ్రామికుల కష్టానికి విలువ కట్టలేదనీ, సమాజంలో సామాన్యుని పాత్రను విస్మరించేది చరిత్రే కాదని చెప్పాడు.

ఇతిహాసపు చీకటికోణం
అట్టడుగున పడి కాన్పించని
కథలన్నీ కావాలిప్పుడు
దాచేస్తే దాగని సత్యం

(మహా ప్రస్థానం, పుట- 76)

పేదలు, నీడలు :

గేయాలలో పేదల బ్రదుకును కరుణ రసాత్మకంగా వర్ణించాడు.

అంతేలే పేదల బ్రదుకులు
తిరిపెమునకు పిడికెడు మెతుకులు
తెరువెరగని దీర్ఘరాత్రిలో
తలపగిలెడి తలపుల గతుకులు

(మహా ప్రస్థానం, పుట- 86)

జగన్నాథుని రథచక్రాలు :

ఈ కవితలో శ్రీశ్రీ జగన్నాథుని రథచక్రాలను విప్లవానికి ప్రతీకగా భావించాడు. 1922 లో 'మాలపల్లి' నవలలో ఉన్నవ లక్ష్మీనారాయణ గారు జగన్నాథ రథాన్ని విప్లవంగా చెప్పడం కద్దు.

"కొత్తా పాతా యావత్తూ ఒక మూసనపడి కరిగి సమ్మిళితమై ఒక నూతన శక్తిగా విజృంభించి జగన్నాథుని రథం వలె పరిభ్రమిస్తున్నది. ఇది నిజంగా జగన్నాథుని రథమ్."

(మాలపల్లి పుట- 377)

'సర్వమ్ శ్రీ జగన్నాథమ్' అంటే ఆ జగన్నాథుని ముందు అందరూ సమానులే. ఎక్కువ తక్కువలు వుండవు. అటువంటి సమసమాజాన్ని కాంక్షిస్తూ ఆదర్శ సమాజాన్ని ఈ కవితలో సూచించాడు. ఐక్యము, స్వాధీనత, జ్ఞానము, శక్తి ఆ రథానికి నాలుగు చక్రాలు.

ఆ రథాల క్రింద పడి నలిగిన దీనులకూ, హీనులకూ కొత్త జీవితాన్ని అందిస్తాయి.

ఈ రథం ఆకాశపు దారులంట హడావిడిగా వెళ్ళి పోతుంది. వాటిని భూమార్గం పట్టించాలి. అంటే కవిత్వాన్ని సామాన్యుడికి చేరువ చేయాలి అనే భావం యిందులో కన్పిస్తుంది.

**ముగింపు :**

ఆధునిక తెలుగు సాహిత్యంలో మహోన్నత శిఖరం శ్రీశ్రీ. శ్రీశ్రీ తెలుగు సాహిత్యాన్ని ఒక ప్రధానమైన మలుపు తిప్పాడు. కవితలో, ఇతివృత్తంలో, విషయంలో వ్యక్తీకరణలో నవ్యతను చూపించాడు.

"నవనవోన్మేషశాలి ప్రజ్ఞా ప్రతిభామతా:" అని ప్రాచీన అలంకారికులు చెప్పారు. అటువంటి ప్రతిభావంతుడైన మహాకవి శ్రీశ్రీ. తన సాహిత్యంలో సామాన్యుడిని నాయకునిగా చేసి , ప్రాచీన సాహిత్యాన్ని ధిక్కరించాడు. రచనా విషయంలో వాస్తవికతను ప్రవేశపెట్టి, భావ కవిత్వంలోని కాల్పనికతను తిరస్కరించాడు. ఇది ఈ కవిత ద్వారా యిచ్చిన ఉపదేశం.

ఇక ఆనందం విషయానికొస్తే శ్రీశ్రీ కవిత్వం కొత్తకొత్త హొయలతో ఉత్సాహంగా, వేగంగా, లయతో, భావావేశంతో చదువుతున్న పాఠకునికి ఊపునిస్తూ పొంగు... దనేది మనకు అనుభవైక వేద్యమే. అతను ఉప... యోగించిన పదాలు, శబ్దాలూ, విరుపులూ, ఖండగ... విన్యాసాలూ పఠితను ఉర్రూతలూగిస్తాయి.. ఈ విధంగా శ్రీశ్రీ కావ్య ప్రయోజనమైన ఆనందోపదేశాలను రెంటి... సాధించిన విద్వత్కవి.

"భావి వేదముల జీవనాదాలు ధ్వనించే కొన్ని గీతా... జాతి జనులు పాడుకునే మంత్రాలయ్యాయి."

(ఆరుద్ర, సమగ్రాంధ్ర సాహిత్యం, పుట- 85...

నా రచనలలో లోకం ప్రతిఫలించి, నా తప...
ఫలించి
నా గీతం గుండెలలో ఘూర్ణిల్లగ
నా జాతి జనులు పాడుకునే
మంత్రంగా మ్రోగించాలని

(మహా ప్రస్థానం, పుట- 7...

అన్న శ్రీశ్రీ కోరిక నెరవేరింది. నేటికీ మనంద... నోళ్ళలోనూ ఆయన కవితలు మ్రోగుతూనే ఉన్నాయి...

"సుకవి జీవించు ప్రజల నాల్కల యందు" అ... జాషువా మాట శ్రీశ్రీ విషయంలో అక్షర సత్యం.

## ఉపయుక్త గ్రంథ సూచి :

1. మహా ప్రస్థానం - శ్రీశ్రీ
2. సమగ్రాంధ్ర సాహిత్యం - ఆరుద్ర
3. కావ్యాలంకార సంగ్రహం - రామరాజభూషణుడు
4. కొడవటిగంటి కుటుంబరావు వ్యాసాలు
5. తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు - వెలమల సిమ్మన్న

Scanned with CamScanner